
@vaartanews @mvnewstv www.mivaartanews.com
TS-27-0016491
# మీ వార్త
AP EDITION
తెలుగు డిజిటల్ దినపత్రిక
విజయవాడ
శనివారం 11 జనవరి 2025
సంపుటి : 2
సంచిక : 268
పేజీలు : 8 వెల : 5/-




తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్‌లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జ్‌లు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



## ఆ నోట్లు ఎక్కడ?

- మిస్టరీగా మారిన రూ.6,700 కోట్లు..
- ఇప్పటికీ తిరిగి రాని నోట్లు..
- రూ.2000 నోట్లను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించి ఏడాదిన్నర దాటింది.
- భారతదేశంలోని అన్ని బ్యాంకు శాఖలలో రూ.2000 నోట్లను డిపాజిట్ చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశం
- 2024 నాటికి రూ.6,691 కోట్లకు తగ్గిందని ఆర్‌బీఐ అధికారిక గణాంకాలు

# బ్రాండ్ ఏపీ

- గత పాలకుల వల్ల అన్ని రంగాలు పతనం
- నిర్మాణ రంగంపై ప్రత్యేక దృష్టి
- గత పాలకులు అన్ని రంగాలను పతనం చేశారు
- నరెడ్కో ప్రాపర్టీ షోలో సీఎం చంద్రబాబు
- ఉచిత ఇసుక విధానం తెచ్చి నిర్మాణ రంగానికి ఊతమిచ్చాం
- నరెడ్కో, క్రెడాయ్ వంటి సంస్థలు కలిసి ముందుకు రావాలి.
- బ్రాండ్ ఏపీ ముందుకెళ్తోంది



**గుంటూరు**

ఆంధ్రప్రదేశ్‌లో నిర్మాణ రంగం అభివృద్ధిపై దృష్టి సారించామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నిర్మాణ రంగంపై 34 లక్షల మంది ఆధారపడి ఉన్నారని తెలిపారు. ఉచిత ఇసుకతో నిర్మాణ రంగానికి ఊతమిచ్చామన్నారు. నిర్మాణ రంగం నిరంతరం జరిగే ప్రక్రియ అని సీఎం చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. నరెడ్కో, క్రెడాయ్ వంటి సంస్థలు ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపు నిచ్చారు. గత పాలకులు అన్ని రంగాలనూ పతనావస్థకు తీసుకొచ్చారని.. రాష్ట్రాన్ని సమస్యల వలయంగా మార్చేశారని ఏపీ సీఎం చంద్రబాబు విమర్శించారు. పడకేసిన నిర్మాణ రంగాన్ని మళ్లీ పైకి తీసుకొస్తామన్నారు. గుంటూరులోని చేబ్రోలు హనుమయ్య మైదానంలో నరెడ్కో ప్రాపర్టీ షోను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. "కొత్త ఏడాది నిర్మాణ రంగం వేగంగా - మిగతా3లో



## జగన్ శవరాజకీయాలు మళ్లీ మొదలుపెట్టారు

బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత

తిరుపతికి వచ్చిన జగన్.. తొక్కిసలాట బాధితులను పరామర్శించి అనంతరం శవరాజకీయాలకు తెరతీశారు


ఫ్యాన్ పార్టీ అధినేత జగన్ చిన్నాన వైఎస్ వివేకా గొడ్డలిపోటు ఎలా జరిగిందో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు

ఎన్నికల్లో గెలిచేందుకు కోడి కత్తి డ్రామాను జగన్ ఎంత ఆసక్తికరంగా రక్తికట్టించారే విషయం సైతం ప్రజలందరికీ తెలుసు


**కర్నూలు**

తిరుపతి తొక్కిసలాట ఘటనపై ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత స్పందించారు. తిరుమల వెంకన్న వైకుంఠ ద్వార దర్శన టికెట్ల కోసం వెళ్లి ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు సీరియస్ అయ్యారని, రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడా - మిగతా3లో

## రాజధానిలో అభివృద్ధి పనులకు టెండర్లు



- ఈ నెల 31న సాయంత్రం 4 గంటల వరకు గడువు విధింపు
- ప్రపంచ బ్యాంకు, ఏడీబీ రుణంతో చేపట్టబోయే పలు అభివృద్ధి పనులకు సీఆర్‌డీఏ టెండర్లు
- వైసీపీ నిర్లక్ష్యంతో నిలిచిన పనులను పూర్తి చేసేందుకు బిడ్లు ఆహ్వానం
- రూ.2,816 కోట్ల విలువైన పనులకు టెండర్‌లను పిలిచింది సీఆర్డీఏ
- బిడ్లను దాఖలు చేసేందుకు ఈ నెల 31న సాయంత్రం 4 గంటల వరకు గడువు విధించింది.



## మహారాష్ట్రలో బీజేపీ విజయానికి ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కారణం

- గత ఏడాది నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడానికి ఆర్‌ఎస్‌ఎస్ పని విధానం, దాని దూకుడు
- హిందూత్వ ప్రచారం వంటివి కీలక స్తంభాలు
- అందుకే 149 స్థానాల్లో పోటీ చేసిన బీజేపీ 132 సీట్లు గెలుచుకున్నది
- శరద్ పవార్ ప్రశంస

## గత ప్రభుత్వం.. ప్రభుత్వ డెయిరీలను చంపేసింది

- కూటమి విజయం అంటే.. ప్రజలు, రాష్ట్రం ఉమ్మడి గెలుపు
- మీరు ఇచ్చిన విజయంతో రాష్ట్రానికి రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులు
- దేశం రుణం తీర్చుకోవాలని యువతకు ఆయన పిలుపు
- పల్లె రుణం తీర్చుకోవాలన్నది తన కోరిక



**కాకినాడ/అమరావతి**

రాష్ట్రవ్యాప్తంగా 12,500 గోకులం షెడ్లు ఏర్పాటు చేశామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పిఠాపురం మండలం కుమారపురంలో గోకులం షెడ్లను శుక్రవారం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రారంభించారు. అనంతరం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. ఈ ఏడాది సంక్రాంతి వేడుకలను అద్భుతంగా జరుపుకుందామని అనుకున్నామన్నారు. కానీ తిరుపతిలో తొక్కిసలాట ఘటన తనను - మిగతా3లో



## మోదీతో చంద్రబాబుతో సక్రమ సంబంధం

- జగన్‌ది అక్రమ సంబంధం.. వైఎస్ షర్మిల ఎద్దేవా
- అంబేద్కర్ పేరును ఫ్యాషన్ అంటూ అవమానించారు
- సభలో అంబేద్కర్ పేరు చెప్పగానే బీజేపీ ఎంపీలు నవ్వుతున్నారు
- ప్రజలు సమానంగా, స్వేచ్ఛగా, సగౌరవంగా బతుకుతున్నారు అంటే రాజ్యాంగం కల్పించిన హక్కు వల్లే

**అమరావతి**

బాబాసాహెబ్ అంబేద్కర్ గురించి పార్లమెంట్‌లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా హేళనగా మాట్లాడారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. అంబేద్కర్ పేరును ఫ్యాషన్ అంటూ అవమానించారని మండిపడ్డారు. సభలో అంబేద్కర్ పేరు చెప్పగానే బీజేపీ ఎంపీలు నవ్వుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖపట్నంలో జై బాపూజీ, జై భీమ్, జై సంవిధాన్ పోస్టర్‌ను రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ శ్రీ మాణిక్యం ఠాగూర్‌తో కలిసి వైఎస్ షర్మిల ఆవిష్కరించారు. - మిగతా3లో

## తిరుపతిలో తొక్కిసలాట ఘటన దురదృష్టకరం

25 లక్షల నగదు.. కుటుంబంలో ఒకరికి జాబ్..

తిరుపతి తొక్కిసలాట మృతుల కుటుంబాలకు టీటీడీ పరిహారం

తొక్కిసలాట ఘటనపై ఇప్పటికే ఏపీ సీఎం చంద్రబాబు న్యాయ విచారణకు ఆదేశించారు



**తిరుపతి**

తిరుపతిలో వైకుంఠ ఏకాదశి ద్వార దర్శనం టోకెన్ల జారీ సమయంలో జరిగిన తొక్కిసలాటలో మృతిచెందిన వారి కుటుంబాలకు టీటీడీ ప్రగాఢ సానుభూతి తెలిపింది. తిరుమల అన్నమయ్య భవన్‌లో టీటీడీ పాలకమండలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ నాయుడు మాట్లాడుతూ.. తిరుపతిలో తొక్కిసలాట ఘటన దురదృష్టకరమని అన్నారు. తొక్కిసలాటలో మృతిచెందిన ఆరుగురి కుటుంబాలకు రూ.25లక్షల పరిహారం అందజేయాలని టీటీడీ తీర్మానించిందని బీఆర్ నాయుడు తెలిపారు. తీవ్రంగా గాయపడ్డ ఇద్దరు - మిగతా3లో

# భారత కూటమిలో బీటలు

**న్యూఢిల్లీ :** భారత కూటమిలో వచ్చిన బీటలు ఇప్పుడిప్పుడే బయటపడ్డాయి. ఆర్జేడీ నాయకుడు తేజస్వి యాదవ్ తర్వాత, ఇప్పుడు నేషనల్ కాన్ఫరెన్స్ నాయకుడు, జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఇండియా బ్లాక్ ఉనికి గురించి ప్రశ్నలు లేవనెత్తారు. ఇందులో ఎజెండా లేదా నాయకత్వం లేదని ఒమర్ అబ్దుల్లా అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల తర్వాత కూటమి సభ్యులందరినీ సమావేశానికి పిలవాలని ఆయన అన్నారు. ఈ కూటమి లోక్‌సభ ఎన్నికలకే పరిమితమైతే దానిని త్వరలో ముగించాలన్నారు. కానీ అది అసెంబ్లీ ఎన్నికలు కూడా అయితే, మనం కలిసి కూర్చుని కలిసి పనిచేయాల్సి ఉంటుందని అబ్దుల్లా ఇక్కడ విలేకరులతో అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఇండియా బ్లాక్‌లో చీలిక తెరపైకి వచ్చింది. సమాజ్‌వాదీ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్, ఎన్‌సిపి సహా అనేక పార్టీలు కాంగ్రెస్‌ను దాటవేసి ఆప్‌కు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించాయి. ఇండియా బ్లాక్ ఉనికి గురించి ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇండియా బ్లాక్ లోక్‌సభ ఎన్నికలకు మాత్రమే అని ఆర్జేడీ నాయకుడు తేజస్వి యాదవ్ చేసిన ప్రకటనపై స్పందిస్తూ, తనకు గుర్తున్నంత వరకు దానికి ఎటువంటి కాలపరిమితి నిర్ణయించబడలేదని నేషనల్ కాన్ఫరెన్స్ నాయకుడు అన్నారు. సమస్య ఏమిటంటే ఇండియా బ్లాక్ సమావేశాన్ని పిలవలేదు.ప్రధాన నాయకత్వం, పార్టీ లేదా భవిష్యత్తు వ్యూహం (ఇండియా బ్లాక్‌లో) ఎజెండా గురించి స్పష్టత లేదని ఆయన పేర్కొన్నారు. పొత్తు కొనసాగుతుందా లేదా అనేది కూడా స్పష్టంగా లేదు. బహుశా ఢిల్లీ ఎన్నికల తర్వాత, ఇండియా బ్లాక్ సభ్యులను సమావేశానికి పిలిపించి, అప్పుడు పరిస్థితి స్పష్టమవుతుందని అబ్దుల్లా అన్నారు. వచ్చే నెలలో జరగనున్న ఢిల్లీ ఎన్నికలకు ముందు ఆప్ కు పెరుగుతున్న మద్దతు గురించి మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ, "ఢిల్లీ ఎన్నికలతో మాకు ఎటువంటి సంబంధం లేదు కాబట్టి నేను ఇప్పుడే దాని గురించి ఏమీ చెప్పలేను" అని అబ్దుల్లా అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్, ఇతర రాజకీయ పార్టీలు బిజెపిని ఎలా బలంగా ఎదుర్కోవాలో నిర్ణయిస్తాయి. గతంలో కూడా ఢిల్లీలో ఆప్ రెండుసార్లు విజయం సాధించిందని అబ్దుల్లా పేర్కొంటూ, "ఈసారి ఢిల్లీ ప్రజలు ఏమి నిర్ణయిస్తారో వేచి చూడాలి" అని అన్నారు.మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా అలయన్స్ ఓటమి తర్వాత, ఇండియా అలయన్స్ ఉనికి గురించి ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నాయకత్వం గురించి ప్రశ్న లేవనెత్తుతూ ఇండియా బ్లాక్‌కు నాయకత్వం వహించడానికి తాను సిద్ధంగా ఉన్నానని చెప్పారు. ఆ తర్వాతే ఇండియా బ్లాక్ గురించి చర్చ మొదలైంది.



**మోడీ చెప్పినట్టుగానే...**

ఇండియా కూటమికి బీటలు వారాయి అని వార్తలు వస్తున్న నేపథ్యంలో.. జమ్ము కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇండియా కూటమిలో ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా వ్యవహార సాగుతోందని మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల వరకే ఇండియా కూటమి అని అనుకుంటే తప్పనిసరిగా దాని మూసివేయాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి వ్యూహాలు రచించకపోవడం.. ఒకవేళ అవి రచించినా అమల్లో పెట్టకపోవడం అత్యంత దారుణమని పేర్కొన్నారు. మరోవైపు రాష్ట్రీయ జనతా నేత తేజస్వి యాదవ్ ఇండియా కూటమిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. కేవలం పార్లమెంటు ఎన్నికల వరకే ఇండియా కూటమి ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు. పార్టీలు తమ అవసరాల దృష్ట్యా స్థానిక ఎన్నికల్లో పోటీ చేయవచ్చని పేర్కొన్నారు. కలిసి పోటీ చేయాలని సందర్భం వచ్చినప్పుడు.. ఒంటరిగానే ఎన్నికల బరిలో ఉండి.. తమ సామర్థ్యాన్ని నిరూపించుకోవచ్చని పేర్కొన్నారు. తేజస్వి యాదవ్ ఈ వ్యాఖ్యలు చేయడంతో? జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఈ వ్యాఖ్యలు చేయడం విశేషం. " ఇండియా కూటమికి బీటలు వారాయి. ఇకపై ఆ కూటమి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లేదు. ఈ లెక్కన చూస్తే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలు నిజమవుతున్నాయి. ఇవే గనుక మునుముందు కొనసాగితే దేశంలో బలమైన ప్రతిపక్షం అంటూ ఉండదు. మోడీ ఆడుతున్న గేమ్లో ఇండియా కూటమి చిక్కి విలవిలలాడిపోవడం అత్యంత దారుణమని" రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

## కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి గుడ్ న్యూస్.. బెయిల్ మంజూరు



హిందూత్వ సిద్ధాంతకర్త వీడీ సావర్కర్‌పై అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలపై దాఖలైన పరువు నష్టం కేసులో కాంగ్రెస్ నేత, ఎంపీ రాహుల్ గాంధీకి ఊరట లభించింది. ఈ క్రమంలో పూణేలోని ప్రత్యేక కోర్టు శుక్రవారం బెయిల్ మంజూరు చేసింది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టు ముందు హాజరైన తర్వాత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌కు రూ.25,000 పూచీకత్తుపై కోర్టు బెయిల్ మంజూరు చేసింది. సీనియర్ కాంగ్రెస్ నేత మోహన్ జోషి కోర్టులో పూచీకత్తుగా హాజరయ్యారు. కాంగ్రెస్ నాయకుడికి కోర్టు ముందు హాజరు కావడానికి శాశ్వత మినహాయింపు ఇచ్చిందని గాంధీ తరపున వాదించిన న్యాయవాది మిలింద్ పవార్ అన్నారు. ఈ కేసు తదుపరి విచారణ ఫిబ్రవరి 18న జరుగుతుందని పవార్ తెలిపారు. సావర్కర్ మనవడు ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదైంది. మార్చి 2023లో లండన్‌లో గాంధీ చేసిన ప్రసంగానికి సంబంధించినది. రాహుల్ తన ప్రసంగంలో స్వాతంత్ర్య సమరయోధుడు రాసిన పుస్తకం గురించి కొన్ని వ్యాఖ్యలు చేశారు.

# దేశ నిర్మాణమే మా ప్రధాన లక్ష్యం..

### చైర్మన్ వ్యాఖ్యలపై వివరణ ఇచ్చిన ఎల్ అండ్ టీ సంస్థ

ఉద్యోగులు వారానికి 90 గంటల పాటు పని చేయాలని ఆదివారాలు సైతం కార్యాలయాలకు వెళ్లాలని ఎల్అండ్‌టీ చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ చేసిన వ్యాఖ్యలు చర్చకు దారి తీస్తున్నాయి. ముఖ్యంగా 'ఎప్పుడూ ఇంట్లోనే ఉంటూ ఏం చేస్తారు..? ఎంతసేపని భార్య ముఖం తదేకంగా చూడగలరు? ' అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ఆయన వ్యాఖ్యలపై నెట్టింట తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. పలువురు సెలబ్రిటీలు సైతం ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఎల్ అండ్ టీ చైర్మన్ చేసిన వ్యాఖ్యలపై కంపెనీ స్పష్టతనిచ్చింది. దేశ నిర్మాణమే తమ సంస్థ ప్రధాన లక్ష్యం అని పేర్కొంది. గత ఎనిమిది దశాబ్దాలకు పైగా భారతదేశ మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు, సాంకేతిక సామర్థ్యాలను ఎల్ అండ్ టీ మెరుగుపరిచిందని వివరించింది. అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగే క్రమంలో అసాధారణ ఫలితాలు సాధించాలంటే అసాధారణమైన కృషి అవసరమని పేర్కొంది. ఈ విస్తృత లక్ష్యాన్నే చైర్మన్ వ్యాఖ్యలు ప్రతిబింబిస్తాయని వివరణ ఇచ్చింది.



వారానికి 90 గంటలు పని చేయాలన్న ఎల్అండ్‌టీ చైర్మన్ ఉద్యోగులు వారానికి 90 గంటల పాటు పని చేయాలని, ఆదివారాలు సైతం కార్యాలయాలకు వెళ్లాలని ఎల్అండ్‌టీ చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ తీవ్ర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఎల్అండ్‌టీ ఉద్యోగులతో ఇటీవల ఆన్‌లైన్‌లో సుబ్రహ్మణ్యన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సంస్థలో వారానికి ఆరు రోజుల పని విధానాన్ని అమలు చేయడాన్ని ఓ ఉద్యోగి ప్రశ్నించారు. దీనికి సమాధానంగా.. 'ఆదివారాలు కూడా మీతో పని చేయించలేకపోతున్నందుకు నేను బాధపడుతున్నాను. మీతో ఆదివారాలు సైతం పని చేయిస్తే చాలా సంతోషపడతాను. ఎందుకంటే, నేను ఆదివారాలు కూడా పని చేస్తున్నాను. ఎంత సేపు ఇంట్లో కూర్చుంటావు? ఎంతసేపు నీ భార్యను అలా తదేకంగా చూస్తూ ఉండగలవు? ఆఫీసుకు వెళ్లి పని చేయడం ప్రారంభించు' అని ఆయన వ్యాఖ్యానించారు. అంతటితో ఆగని సుబ్రహ్మణ్యన్.. వారానికి 90 గంటలు పని చేయాలని సైతం ఆయన సెలవిచ్చారు. తాను ఒక చైనా వ్యక్తితో మాట్లాడానని, చైనా కార్మికులు వారానికి 90 గంటలు పని చేస్తారని, అమెరికన్లు 50 గంటలే పని చేస్తారు కాబట్టి కొన్ని రోజుల్లో అమెరికాను చైనా దాటేస్తుందని ఆ వ్యక్తి చెప్పినట్టు సుబ్రహ్మణ్యన్ చెప్పుకొచ్చారు. 'మీరు కూడా ప్రపంచంలో ఉన్నత స్థాయిలో ఉండాలంటే వారానికి 90 గంటలు పని చేయాల్సిందే. ముందుకొచ్చి పని చేయండి' అని ఆయన పిలుపునిచ్చారు. ఆయనపై నెటిజన్లు మండిపడుతున్నారు. ఉద్యోగుల వ్యక్తిగత జీవితాలను చిన్నచూపు చూసేలా ఆయన మాట్లాడుతున్నారని విమర్శిస్తున్నారు.

# జార?ండ్ మాజీ ముఖ్యమంత్రి రఘుబర్ దాస్ బీజేపీలో చేరిక

'మేము తిరిగి వస్తామనే నినాదంతో జార?ండ్ మాజీ ముఖ్యమంత్రి, ఒడిశా గవర్నర్ రఘువర్ దాస్ ఈరోజు బీజేపీలో చేరారు. శుక్రవారం రాంచీలోని బీజేపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రఘువర్ దాస్ రెండోసారి పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. బీజేపీ సభ్యత్వం తీసుకున్న తర్వాత, రఘువర్ దాస్ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. 'ఒడిశా గవర్నర్ పదవికి రాజీనామా చేయడం ద్వారా, ఆయన ఇప్పుడు తన పాత పాత్రకు తిరిగి వస్తున్నట్లు చెప్పారు. గవర్నర్‌గా ఉండటం గౌరవానికి సంబంధించిన విషయమన్నారు.

**కొత్త ఏడాది.. కొత్త ఉత్సాహంతో**

2024 సంవత్సరం నుంచి పాఠాలు నేర్చుకుంటూ 2025 కొత్త సంవత్సరంలో కొత్త శక్తి, కొత్త ఉత్సాహం, కొత్త ఉత్సాహంతో, అందరూ బీజేపీ కార్యకర్తలు ప్రజా ప్రయోజనాల కోసం పోరాడి విజయం సాధించాలని మాజీ ముఖ్యమంత్రి అన్నారు. జనవరి 10 తనకు చారిత్రాత్మకమైన రోజు అని రఘువర్ దాస్ అన్నారు. 1980లో ఈ రోజున, ఆయన బీజేపీలో ప్రాథమిక సభ్యుడయ్యారు. ఇప్పుడు ఆయన రెండో సారి బీజేపీ సభ్యత్వాన్ని తీసుకుంటున్నారు. తాను గవర్నర్‌గా నియమితుడైనప్పుడు, 2023 అక్టోబర్ 26న న్యూఢిల్లీలో జాతీయ అధ్యక్షుడు జె.పి. నడ్డాను కలిసి తన రాజీనామాను సమర్పించినప్పుడు, అది తన జీవితంలో చాలా భావోద్వేగ క్షణం అని ఆయన అన్నారు.

**గెలుపు, ఓటములు**

రాజకీయ జీవితంలో గెలుపు, ఓటములు ఉంటాయని రఘువర్ దాస్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. గెలుపు, ఓటమి జీవితంలో ఒక భాగమని అన్నారు. 1984లో బీజేపీకి ఇద్దరు ఎంపీలు ఉన్నప్పుడు ప్రతిపక్షాలు 'హమ్ దో హమారే దో' అని ఎగతాళి చేశాయని, ఆ రోజును ప్రజలు చూశారని పేర్కొన్నారు. కానీ మీ అందరికీ తెలుసు, ఇప్పుడు బీజేపీ దేశాన్ని అంతిమ స్థాయికి తీసుకెళ్లే దిశగా కొనసాగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రజలకు సేవ చేయడానికి అధికారం మనకు ఒక సాధనమని ఆయన అన్నారు. ఈ కారణంగా ప్రధానమంత్రి నాయకత్వంలో కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం వరుసగా మూడవసారి అధికారంలోకి వచ్చింది. నేడు, భారతీయ జనతా పార్టీ, ఎన్డీఏ ప్రభుత్వాలు దేశంలోని 22 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నాయని రఘువర్ దాస్ తెలిపారు.



**కొన్ని నెలల తర్వాత పోరాటం**

జార?ండ్ ప్రజలు ఇచ్చిన ఆదేశాన్ని తాను గౌరవిస్తున్నానని మాజీ ముఖ్యమంత్రి రఘువర్ దాస్ అన్నారు. జార?ండ్ ప్రజలు ఇండియా అలయన్స్ ప్రభుత్వానికి పాలించడానికి మెజారిటీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ఆధారంగా ఇండియా అలయన్స్‌కు ఆధిక్యం లభించిందన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని ఆయన అన్నారు. సంకీర్ణ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడానికి పార్టీ కొన్ని నెలలు మాత్రమే వేచి చూస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో లేకపోతే బీజేపీ వీధుల నుంచి సభ వరకు ప్రజా ప్రయోజన అంశాలపై వాగ్దానాలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని ఒత్తిడి చేస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బాబులాల్ మరాండి, వర్కింగ్ ప్రెసిడెంట్ రవీంద్ర రాయ్, కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్, ఎంపీ మనీష్ జైస్వాల్, రాజ్యసభ ఎంపీ ఆదిత్య సాహు, మాజీ ప్రతిపక్ష నాయకుడు అమర్ బౌరి, ఎమ్మెల్యే సహా అనేక మంది బీజేపీ నేతలు నీరా యాదవ్, అలోక్ చౌరాసియా సహా పలువురు హాజరయ్యారు.

## రాష్ట్ర మీడియా విభాగం వైస్ ప్రెసిడెంట్ గా జరిపిటి వీరాంజనేయులు




**మీ వార్త ఉమ్మడి కడప జిల్లా ప్రతినిధి** భక్త కుమార్ రాష్ట్ర నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమం ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర అధ్యక్షులు కమిటీ సభ్యులకు మధిరె రంగసాయిరెడ్డి నియామక పత్రాలు అందజేత పబ్లిక్ టుడే,గుంటూరు,రాష్ట్ర మీడియా మరియు జర్నలిజం విభాగాలకు రాష్ట్ర అధ్యక్షులుగా పాటుకూరి నరేష్ మరియు రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గా స్థానిక విలేకరి జెరిపిటి వీరాంజనేయులును నియమిస్తూ నియామక ఉత్తర్వులను అధ్యక్షులు అందజేశారు. ఆదివారం గుంటూరులో జరిగిన ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవ సందర్భంగా నూతన కమిటీని రాష్ట్ర అధ్యక్షులు మధిరె రంగసాయిరెడ్డి అధ్యక్షతన రాష్ట్రంలోని 8 విభాగాల్లో రాష్ట్ర అధ్యక్షులు ,కార్యవర్గ సభ్యులను నియమించారు. ఈ సందర్భంగా మీడియా మరియు జర్నలిజం విభాగానికి సంబంధించి పాటుకూరి నరేష్ మరియు జెర్పిటి వీరాంజనేయులును నియమిస్తూ నియామక పత్రాలను ఆయన అందజేశారు.ఈ ప్రజా సంకల్ప వేదికలోని ప్రజా చైతన్య విభాగం,ప్రజా సమస్యల పరిష్కార విభాగం, మానవహక్కుల పరిరక్షణ విభాగం, అవినీతి నిరోధక విభాగం,సమాచార హక్కు చట్టం, మహిళల

## మునిసిపల్ సమావేశం లో సాధారణ సమస్యల పై చర్చ


**అజండాలో 19 అంశాలకు ఆమోదం**



**మీ వార్త రిపోర్టర్ సూళ్లూరుపేట టౌన్ జనవరి 10** సూళ్లూరుపేట మున్సిపాలిటీ లో ఉన్న సాధారణ సమస్యలను శుక్రవారం జరిగిన మునిసిపల్ సమావేశం లో కౌన్సిలర్లు చేర్చకు తీసుకువచ్చారు, మునిసిపల్ కమీషనర్ చిన్నయ్య పర్యవేక్షణ లో జరిగిన సమావేశం లో చైర్మన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి పాల్గొన్నారు, ముందుగా సమావేశం లో అజండా లో ఉన్న 19 అంశాలను చదివి వినిపించిన తరువాత వాటికి కౌన్సిలర్లు ఆమోదం తెలిపారు , ఈ సందర్భముగా కౌన్సిలర్లు మున్సిపాలిటీ లోని సాధారణ ప్రజా సమస్యలను గురించి సమావేశం దృష్టికి తీసుకు వచ్చి వాటి పరిష్కారం కు డిమాండు చేశారు, ప్రతి సమస్య పరిష్కారం కు సిద్ధం చేస్తున్న ప్రణాళికలు గురించి కమీషనర్ చిన్నయ్య వివరణ ఇవ్వడం జరిగింది, కౌన్సిలర్లు సమావేశం లో తీసుకువచ్చిన అంశాలలో పట్టణం లో దోమల సమస్య నివారణకు ఫాగింగ్ చేయాలనీ, రోడ్ల పైన తిరుగుతున్న ఆవులు గురించి, శునకాలు ఎక్కువగా ఉన్నాయని, మున్సిపాలిటీ స్థలం లో పరిశ్రమ బస్సులు పెట్టి ఇబ్బంది కలిగితున్నారని,పట్టణం లో కాలి స్థలాల యజమానులకు నోటీసులు పంపి స్థలాలు శుభ్రం చేయించాలని కోరడం జరిగింది.సమావేశం ముగిసిన అనంతరం చైర్మన్,కమీషనర్ అందరికి ముందస్తు సంక్రాతి శుభాకాంక్షలు తెలుపుతూ .
స్వీట్లు పంచిపెట్టారు.

## 'ఇండియా' బ్లాక్ శాశ్వతం..

**కేవలం ఎన్నికల్లో పోటీ కోసం కాదు: ఫరూక్ అబ్దుల్లా**



**శ్రీనగర్:** ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' బ్లాక్ శాశ్వతమని జమ్ముకశ్మీర్ మాజీ సీఎం, నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ) అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా అన్నారు. ఈ కూటమి కేవలం ఎన్నికల్లో పోటీ చేయడం కోసమే కాదని తెలిపారు. దేశాన్ని బలోపేతం చేయడం, ద్వేషాన్ని తొలగించడం కోసమని చెప్పారు. 'ఇండియా' బ్లాక్‌లో భాగమైన ఆప్, కాంగ్రెస్ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పరస్పరం తలపడుతున్నాయి. ఈ కూటమికి చెందిన టీఎంసీ, శివసేన (యూబీటీ) వంటి పార్టీలు ఆప్‌కు మద్దతు ప్రకటించాయి. ఈ నేపథ్యంలో 'ఇండియా' కూటమి ఐక్యత, మనుగడపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కేవలం లోక్‌సభ ఎన్నికల కోసమే అయితే ఈ కూటమిని ముగించవచ్చని ఫరూక్ అబ్దుల్లా కుమారుడు, జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా గురువారం సూచించారు. కాగా, ఈ పరిణామాల నేపథ్యంలో 'ఇండియా' కూటమి భవిష్యత్తు గురించి మీడియా అడిగిన ప్రశ్నకు ఫరూక్ అబ్దుల్లా సమాధానమిచ్చారు. ఈ కూటమి కేవలం ఎన్నికల్లో పోటీ చేయడం కోసం కాదని తెలిపారు. దేశాన్ని బలోపేతం చేయడం, ద్వేషాన్ని తొలగించడం కోసమని చెప్పారు. 'ఈ కూటమి శాశ్వతం. ఇది ప్రతి రోజు, ప్రతి క్షణానికి సంబంధించినది' అని అన్నారు. అయితే ఒమర్ అబ్దుల్లా నేతృత్వంలోని ప్రభుత్వం కేంద్రంతో పోరాటం చేయదని తెలిపారు. జమ్ముకశ్మీర్ సమస్యలను పరిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేస్తుందని స్పష్టం చేశారు.

# తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా ప్రారంభమైన వైకుంఠ ద్వార దర్శనం





**మీ వార్త తుమ్మలగుంట తిరుపతి జిల్లా..** ఆగమోక్తంగా పూజలు చేసి వైకుంఠ ద్వారం ప్రారంభం చేసిన అర్చకులు కల్యాణ వేంకటేశ్వర స్వామి వైకుంఠ ద్వార ప్రారంభం పూజలో పాల్గొన్న చెవిరెడ్డి దంపతులు అంతకు ముందు జరిగిన అభిషేక సేవలో పాల్గొన్న ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి కుటుంబ సభ్యులు, వైకువైకుంఠ ద్వారంలో కల్యాణ వేంకటేశ్వర స్వామి దర్శనార్థం ఉదయం 5 గంటల నుంచే క్యూలైన్లలో బారులు తీరిన భక్తులు తెలుగు తల్లి విగ్రహం నుంచి ప్రధాన ఆలయం వరకు గంట గంటకు పెరుగుతున్న భక్తుల తాకిడి సామాన్య భక్తులకు పెద్ద పీఠ వేసి దర్శన ఏర్పాట్లు చేసిన ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆలయం పరిసరాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన సప్త ద్వారాలు, భక్తులను ఆకట్టుకునేలా ఫల పుష్పాలంకరణ సుగంధభరిత పుష్పాలు , పరిమళం భరిత పత్రాలతో గర్భాలయంతో పాటు వైకుంఠ ద్వారం అలంకరణ గ్రామంలోని ప్రధాన రహదారి నుంచి వాహనాలు దారి మళ్లించిన పోలీసులు కార్లు, ద్వి చక్ర వాహనాలను సైతం పార్కింగ్ స్థలాలకు మళ్లిస్తున్న పోలీసులు పోలీసులతో పాటు ప్రయివేటు సెక్యూరిటీ సిబ్బందితో పటిష్టంగా భద్రతా చర్యలు



తీసుకున్న చెవిరెడ్డి క్యూలైన్లలో గోవింద నామ స్మరణలతో సాఫీగా ముందుకు కదులుతూ అర్ధ గంటలో స్వామి దర్శనం చేసుకుంటున్న భక్తులు ఆలయం వద్ద అలంకరణ , సామాన్య భక్తులకు దర్శన ఏర్పాట్లుపై సంతృప్తి వ్యక్తం చేస్తూన్న భక్తులు సాంస్కృతిక వేదికపై నుంచి నిరంతరాయంగా అన్నమయ్య సంకీర్తనలు , నృత్యాలతో అలరిస్తున్న కళాకారులు.

## సమస్యలపై అధికారులు ఎప్పటికప్పుడు స్పందించి పరిష్కరించాలి




**మీ వార్త ఉమ్మడి కడప జిల్లా ప్రతినిధి** భక్త కుమార్ ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి.ప్రజల సమస్యలపై అధికారులు ఎప్పటికప్పుడు స్పందించి పరిష్కరించాలని ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం స్థానిక ఎంపీడీవో సభా భవనంలో ఏర్పాటుచేసిన మండల సమావేశానికి ఎంపిడిఓ రెడ్డెయ్య, ఎమ్మార్వో శ్రీనివాసులు లతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అనారోగ్యంతో మృతి చెందిన ఏవో గురుప్రసాద్, అటెండర్ సునీత లకు సంతాపం తెలిపి మౌనం పాటించారు. ఈ సందర్భంగా సభ్యులు పలు సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. గుడ్లవారిపల్లెలో స్కూల్ బిల్డింగ్ భవనమును కొంతమంది ఆక్రమించుకున్నారని ఈ విషయం స్థానిక ఎంఈఓ చక్రే నాయక్ కి తెలియజేసిన పట్టించుకోవడంలేదని ఆ గ్రామ సర్పంచ్ వెంకటనారాయణ రెడ్డి తెలిపారు. ఫిబ్రవరి 28,మార్చి1,2 న జరగబోవు గంగమ్మ జాతర సందర్భంగా జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం రోడ్లు గుంతల మయమై దర్శనమిస్తున్నాయని ఆర్ అండ్ బి, పంచాయతీ అధికారులు చొరవ చూపి వాటికి మరమ్మతులు చేయాల్సి ఉంటుందని తెలిపారు. చాలా గ్రామాల్లో చెరువులు , చెక్ డ్యాం లు కోతలకు

## ముక్తిదాయకం...వైకుంఠ ఏకాదశి పర్వదినం...




**మీ వార్త ఉమ్మడి కడప జిల్లా ప్రతినిధి** భక్త కుమార్ శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి వైకుంఠ ఏకాదశి పర్వదినం ముక్తిదాయకమని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు.శ్రీ వెంకటేశ్వర స్వామి కరుణా కటాక్షాలతో ప్రజలందరూ సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు.

## సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన సీఐటీయూ రాష్ట్ర నాయకులు జి. ఓబులు గారు !

### చర్చలు విఫలం

**మీ వార్త ఉమ్మడి కడప జిల్లా ప్రతినిధి భక్త కుమార్** ఏపీఎండీసీ యాజమాన్యం వారు ఉద్యమం చేస్తున్న కార్మిక సంఘాలతో ఈరోజు మంగంపేట నందు చర్చలు జరపటం జరిగినది. ఈ చర్చలలో కార్మిక సమస్యలను యాజమాన్యం పరిష్కారం చేస్తామని తెలపని కారణంగా కార్మిక సంఘాలు 16 వ తేదిన సమ్మె చేస్తామని యాజమాన్యం కు తెలిపారు. ఈరోజు ఏపీఎండీసీ సంస్థ మంగంపేట బ్రాంచ్ ఆధ్వర్యంలో నాలుగు కార్మిక సంఘాలు ఐదు డిమాండ్స్ పరిష్కరించాలని ఏపీఎండీసీ అడ్మినిస్ట్రేషన్ ఆఫీస్ వద్ద దశలవారీ ఆందోళనలో భాగంగా భోజన విరామ సమయంలో శుక్రవారం నల్ల బ్యాడ్జ్‌తో నినాదాలతో నిరసన కార్యక్రమాలు,చేపట్టి ఎనిమిదవ రోజుకు చేరిన సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు,



ఏపీఎండీసీ ఉద్యమంలో పాల్గొని మద్దతు తెలిపారు .ఈ కార్యక్రమం లో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. ఓబులు గారు, మాట్లాడుతూ
ఈ మధ్య కాలంలో ఏపీఎండీసి యాజమాన్యం వారు గ్రేడ్ టెండర్ ను పిలవడం జరిగినది. ఈ టెండర్ సంస్థ మనుగడకే ప్రమాదం ఏర్పడేలా ఉన్నది అని ఆయన మండిపడ్డారు.ప్రస్తుతం సి డి గ్రేడ్ ఒక టన్నుకు 1680 రూపాయలు ఉంటే ఏపీఎండీస

## సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కోడిపందేలు,పేకాట మరియు ఇతర అసాంఘిక



**మీ వార్త ఉమ్మడి కడప జిల్లా ప్రతినిధి భక్త కుమార్** కార్యకలాపాలు నిర్వహిస్తే చట్ట పరిధిలో కఠిన చర్యలు తీసుకుంటాం.. అన్నమయ్య మరియూ కడప జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారు..

**ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ....**
సంక్రాంతి పండుగ రోజులలో సాంప్రదాయ క్రీడల పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. కోడిపందేలు, పేకాట నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జూద క్రీడలు కాకుండా సాంప్రదాయ ఆటలు ఆడుకోవాలని సూచించారు. కోడిపందేలు, పేకాట, గుండాట, చక్కా బొమ్మ... ఇలా ఏ జూద వ్యసనమైనా ప్రజల జీవితాలను నాశనం చేస్తుందన్నారు. అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనే వారిని ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించబోమన్నారు. కోడి పందేల జూదరులు, కోడి కత్తుల తయారీదారులు మరియు పేకాట శిబిరాల నిర్వహకులపై ఇప్పటికే బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నామన్నారు. వారిపై గట్టి నిఘా ఉంచామన్నారు. కోడి పందేలు, జూదాల వల్ల ప్రజలు సులభంగా డబ్బులు సంపాదించాలని ఆశ పడి పందేలు కాసి డబ్బును నష్టపోతున్నారన్నారు. దీనివలన పండగ పూట వారి కుటుంబం ఇబ్బంది పడే అవకాశం

## మార్చి 1,2 న శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ దేవత జాతర మహొత్సవ కార్యక్రమం .

### గంగమ్మ జాతర వేలం పాట
### ఆదాయం రూ.19,47,000/-




**మీ వార్త ఉమ్మడి కడప జిల్లా ప్రతినిధి భక్త కుమార్** ఫిబ్రవరి 28 నుండి మార్చి 2 వరకు మూడు రోజుల పాటు భక్త కోటి జన సందోహం నడుమ జరగబోవు శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ దేవత తిరుణాల సందర్భంగా శుక్రవారం నిర్వహించిన వేలంపాటలో రూ.19లక్షల 47 వేలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ప్రత్యేక అధికారి శ్రీనివాసులు తెలియజేశారు.జాతర మూడు రోజులు టోల్ గేట్లు రూ.5 లక్షల 70 వేలు ,జాతర మూడు రోజులు టెంకాయలు రూ.6 లక్షల 30 వేలు, విడిదినాల తలనీలాలు రూ.5 లక్ష 52వేలు,విడిదినముల యందు పూలదండలు రూ.1 లక్ష 95 వేలు చొప్పున , మొత్తం కలిపి రు.19 లక్షల 47 వేలు ఆదాయం వచ్చినట్లు ప్రత్యేక అధికారి తెలిపారు. జాతర మూడు రోజులు తలనీనాలు, విడి దినముల రోజున అంగళ్లు టోల్ గేట్లు, విడి దినముల రోజున టెంకాయలు పూల సామాగ్రి, విడుదినములను షామియానా సపరేట్ అంగళ్లు కలిపి మిగిలిపోయిన నాలుగు వేలం పాటలు సరియైన వేలం పాట రానందువలన తిరిగి ఈ నెల 17 న వేలం పాటను నిర్వహిస్తామని ఆలయ అధికారు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది,వేలంపాట దారులు , ఆలయ పూజారులు,పోలీస

## వైస్సార్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి గారు




**మీ వార్త ఉమ్మడి కడప జిల్లా ప్రతినిధి భక్త కుమార్** రామాపురం మండలం,సుద్దమళ్ళ గ్రామం వైస్సార్సీపీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంక్రాంతి క్రికెట్ పోటీలను మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి గారు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా యువతతో కలిసి సరదాగా ఆయన క్రికెట్ ఆడారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, ఓడిన గెలిచిన క్రీడాకారుల క్రీడా స్ఫూర్తిని కొనసాగించాలని మాజీ ఎమ్మెల్యే అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా క్రీడలు నిర్వహించడం అభినందనీయమన్నారు.వారితో వైస్సార్సీపీ యూత్ పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి పర్వదినం శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లిండ్ల మహేష్



**మీ వార్త ఉమ్మడి కడప జిల్లా ప్రతినిధి భక్త కుమార్** వైకుంఠ ఏకాదశి పర్వదినం ముక్తిదాయకమని పిల్లిండ్ల మహేష్ అన్నారు.శ్రీ వెంకటేశ్వర స్వామి మహా విష్ణు ,కరుణా కటాక్షాలతో ప్రజలందరూ సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం కాంబారాయునికొండ పైన మహా విష్ణు ఆలయంలో టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లిండ్ల మహేష్ సతీమణి స్వాతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికీ ఆలయ పూజారి వారికీ తీర్ద ప్రసాదలు అందజెశారు

## స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జీవితం స్ఫూర్తిదాయకం...




**మీ వార్త ఉమ్మడి కడప జిల్లా ప్రతినిధి భక్త కుమార్** వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి మహనీయులు, స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జీవితం స్ఫూర్తిదాయకమని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు.తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడైన వడ్డే ఓబన్న అందించిన స్ఫూర్తిని అందరూ స్మరించుకోవాలన్నారు. ఆయన చరిత్ర చిరస్మరణీయం, జీవితం అందరికీ ఆదర్శమన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ప్రధాన సహచరుడిగా బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా చేసిన పోరాటంలో ఆయన పోషించిన పాత్ర చరిత్రలో నిలిచి పోతుందన్నారు. ఓబన్న నిరంతరం కష్టపడే తత్వంతో జీవితాంతం చెడుపై పోరాటం సాగించారన్నారు. ఆయన విలువలు, సూచనలు పాటిస్తూ మెరుగైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరమూ కృషి చేయాలన్నారు. బలహీన వర్గాలకు గత జగన్ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు.

## జర్నలిస్ట్ ముకేశ్ చంద్రకర్ హత్య నియంత పాలనను తలపిస్తుంది..

### మేడా శ్రీనివాస్ , జర్నలిస్ట్స్ డెమోక్రటిక్ రైట్స్ ఫోరం (జె డి ఆర్ ఎఫ్ )..



**రాజమండ్రి: మీ వార్త ప్రతినిధి:** వాస్తవాలను వెలికితేసే జర్నలస్తుల పై దాడులు, దౌర్జన్యాలు, హత్యలు చేయటం ప్రజాస్వామ్యం అనిపించుకుంటుందా ! అని , రోజు రోజు కు రాజకీయ రాబందులు పెట్రేగిపోతున్నారని , పాలకులు మాఫియా ముఠాలతో చేతులు కలిపి జర్నలిస్తులను భయభ్రాంతులకు గురించేస్తున్నారు. జర్నలిస్ట్ ముకేశ్ చంద్రకర్ ను సొంత వారితోనే హత్య చేయించటం హేయమైన చర్య అని , ముకేశ్ చంద్రకర్ హత్య చత్తీస్ గడ్ సర్కార్ శాంతి భద్రతల సమస్యలను వేలెత్తి చూపుతందని , ముకేశ్ చంద్రకర్ హత్య పై పాలకులు , రాజకీయ పార్టీలు స్పందించక పోవటం బాధాకారామని , జర్నలిస్ట్ మిత్రులు యాకం కావాల్సిన తరుణం ప్రస్తుతం నెలకుందని , కార్పొరేట్ మీడియా ప్రభావం కారణంగా జర్నలిస్ట్ మిత్రుల ఐఖ్యత నా నాటికి నీరుగారి పోతుందని , జర్నలిస్ట్ లకు భద్రత లేక పోయిందనిదజర్నలిస్ట్ ల కలం కలం కలిస్తే పాలకులకు మనుగడే కష్టం అవుతుందని ఆయన హెచ్చిరించారు.జర్నలిస్ట్ ముకేశ్ చంద్రకర్ హత్య ను ఆ రాష్ట్ర సర్కార్ భాద్యతగా వ్యవహారించి దోషులను ప్రత్యేక న్యాయస్థానం ద్వారా కాలయాపన లేకుండా శిక్షించాలి , చంద్రకర్ కుటుంబానికి ఆ రాష్ట్ర సర్కార్ 1 కోటి రూపాయలు నష్టపరిహారం ప్రకటించాలి . జర్నలిస్తులకు ప్రత్యేక భద్రతా చట్టం అమలు చేయాలని జె డి ఆర్ ఎఫ్ ప్రధాన కార్యదర్శి మేడా శ్రీనివాస్ డిమాండ్ చేసారు ..

# ప్రైవేటు ఉద్యోగం చేస్తున్న అంగన్వాడీ టీచర్





**పిల్లల ఆలనా పాలనా ఆయాలదే**

**తల్లిదండ్రుల ఫిర్యాదు**

**బాలామృతం అమ్ముకున్నట్లు కేసు**



**రాజమహేంద్రవరం: మీ వార్త ప్రతినిధి:** రాజమండ్రి నగరంలోని 16 వ వార్డులోనిఅంగన్వాడీ కేంద్రలో టీచర్ గా చేస్తున్న సగరాల దేవి పిల్లల ఆలనా పాలనా ఆయాల మీద వదిలి ప్రైవేటు ఉద్యోగం చేస్తుండడం పట్ల తలిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పిల్లల పట్ల కేర్ తీసుకోవాల్సిన అంగన్వాడీ టీచర్ తన బాధ్యతలు వదిలి హైవే మీద ఉన్న ఒక డ్రైఫ్రూట్స్ షాపులో ఉద్యోగంచేయడానికి వెళుతున్నారని చెబుతున్నారు. వార్డులో ఉన్న రెండు అంగన్వాడీ కేంద్రాల్లో 18 మంది పిల్లలు ఉంటే ఆమె మాత్రం 26 మంది ఉన్నట్లు రికార్డుల్లో చూపుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఒక కేంద్రలో 20 మంది,మరో దానిలో ఆరుగురు పిల్లలు ఉన్నారని ఆమె లెక్కలు చెబుతుండడం వివాదాస్పదమవుతోంది. పైగా అంగన్వాడీ టీచర్ దేవి బాలామృతం అమ్ముకున్నారని ఫిర్యాదులు రావడంతో ఆమెపై బొమ్మూరు పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేశారు. ఆమె పనితీరు సరిగా లేకపోవడంతో ఇప్పటికే మూడు మెమోలు ఇచ్చారు. అయినా దేవి పద్ధతి మారలేదని తలిదండ్రులు చెబుతున్నారు. టీచర్ దేవిపై అధికారులు చర్యలు తీసుకోవాలని, అంగన్వాడీ కేంద్రంలో పిల్లలను శ్రద్ధగా చూసుకునే మరో టీచర్ ను నియమించాలని తలిదండ్రులు కోరుతున్నారు.

## పెడన శ్రీ వాసవి క్షేత్రంలో వైకుంఠ ఏకాదశి అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు ఉత్తర ద్వార దర్శనం

**మీ వార్త విలేఖరి పెడన** పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి క్షేత్రములోని శ్రీ పద్మావతి అలివేలుమంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉపాలయం నందు నిర్వహిస్తున్న ధనుర్మాస మహెూత్సవములలో భాగంగా వైకుంఠ ఏకాదశి సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న మంజులత, ప్రధాన కార్యదర్శి కేటీ మురళీకృష్ణ ప్రసన్న లక్ష్మి, చిలకల శ్రీనివాస్ రామలక్ష్మి, ఆలపాటి ఆనంద విటల్ ధనలక్ష్మి, జల్లూరి సుధాకర్ నిర్మల దేవి దంపతులచే ఉదయం ఐదు గంటలకు ఉత్తర ద్వార దర్శన పూజ, శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి 21 రకముల ద్రవ్యములతో అభిషేకములు, ప్రత్యేక పూజలను శ్రీ వాసవి క్షేత్రము ఆలయ ప్రధాన అర్చకులు స్వర్ణ సాయిబాబు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న పర్యవేక్షణలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భముగా విజయవాడకు చెందిన ఘనపాటి నవీన్ 15 మంది రుత్వికులు నిర్వహించిన సుదర్శన హెూమం, శ్రీ స్వామి వారికి లక్ష తులసీ దళ అర్చన కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్య దంపతులు పాల్గొని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వేకువజాము నుండి అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ స్వామివారిని దర్శించుకున్న భక్తులకు పట్టణ ఆర్యవైశ్య సంఘం వారు తీర్థ ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తమ్మన వెంకట సుబ్బారావు కార్యదర్శులు జవాజి నాగు, కోడూరు రమేష్ మండల ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు కొత్త ఫణిభూషణరావు అధ్యక్షులు దేసు శ్రీనివాస్ సభ్యులు బూరగడ్డ భాస్కర్, గుర్రం నారాయణ పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు తమ్మన లక్ష్మి తాయారు అధ్యక్షురాలు కొమ్మూరి సుధారాణి తదితరులు పాల్గొన్నారు.







## అన్ని దానాలోకెల్లా అన్నదానం మిన్న

-కుబేర యాదవ్



**అనంతపురం, శెట్టూరు జిల్లా ప్రతినిధి జనవరి 10(మీ వార్త ):-** కళ్యాణదుర్గం మండలంలోని మల్లిపల్లి గ్రామం లో జనవరి 21న శ్రీ చౌడేశ్వరి దేవి జాతర మహెూత్సవ జరుగుతున్న సందర్భంగా, భక్తాదులకు గ్రామ ప్రజలకు దేవి జాతర మహెూత్సవములో అన్నదాన కార్యక్రమము చేయుటకు, మల్లేపల్లి గ్రామ భక్తాదులు శెట్టురు మండలం మంగంపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, అనంతపురం జిల్లా అఖిలభారత యాదవ సంఘం అధ్యక్షులు కుబేర యాదవును చౌడేశ్వరి దేవి జాతర మహెూత్సవములు అన్నదాన కార్యక్రమమునకు సహాయము కోరగా, కోరిన వెంటనే పదివేల రూపాయలు, అన్నదానము కొరకు విరాళంగా ఇచ్చారు. కోరిన వెంటనే చౌడేశ్వరి దేవి జాతరకు అన్నదాన కార్యక్రమమునకు ఆర్థిక సహాయం చేసినందుకు మల్లి పల్లి ప్రజలు భక్తాదులు, కుబేర్ యాదవ్ వారి కుటుంబ సభ్యులు సుఖసంతోషాలుగా ఉండాలని, వారిపై ఎల్లవేళలా చౌడేశ్వరి దేవి కటాక్షం ఉండాలని కోరుకుంటూ కృతజ్ఞతలు తెలియజేశారు.

## వేణి ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రి నందు గర్భిణీలకు ఆహారం పంపిణీ



**పి గన్నవరం, (మీ వార్త విలేఖరి)** అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం మండలం ప్రభుత్వ ఆసుపత్రి నందు వేణి ఫౌండేషన్ చైర్మన్ నల్లా గంగా ఈశ్వరరావు ఆధ్వర్యంలో గర్భిణి స్త్రీలకు ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ కార్యక్రమంలో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని 250 మందికి పౌష్టిక ఆహారం అందజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీఓ ప్రసాద్ హాస్పిటల్ ప్రసూతి వైద్య నిపుణులు శిరీష దంత వైద్యులు కోటేశ్వరరావు మత్తు వైద్యులు అప్పారి సూర్యనారాయణ హెడ్ నర్స్ కుమారి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మరియు నల్లా పెద్ద కాపు నల్లా ఫణి బీవీ హనుమంతరావు బొక్కా వెంకట రాము కొర్లపాటి సూరిబాబుజగత ప్రసాద్ తోలేటి సాయిబాబు గుర్రం వీరబాబు కొమ్ముల వెంకటేశ్వరరావుమరియు తదితరులు ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా లేక రైతుల అగచాట్లు పట్టించుకోని ట్రాన్స్కో అధికారులు..



**చావాలి( మీ వార్త ప్రతినిధి పెళ్లకూరు మండలం):** తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం చావాలి పంచాయతీలో వ్యవసాయ రైతులు విద్యుత్ సరఫరా లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. గత మూడు రోజులుగా విద్యుత్ సరఫరా లేక వ్యవసాయ మోటార్లు కదలడం లేదు. పంట పొట్టదశలో ఉండటం నీరు అధికంగా పొలానికి అందించాల్సి ఉంది. ట్రాన్స్కో అధికారులకు విద్యుత్ సిబ్బందికి రైతులు సమాచారం అందించిన పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. మిగిలిన విషయాల్లో అధికారులు చురుగ్గా ఉంటున్నారు తప్ప రైతుల సమస్యలను పట్టి పట్టినట్లు వ్యవహరిస్తున్న తీరుపై విమర్శలు తావిస్తుంది. నిత్యం రైతుల సమస్యల లో ముందుండాలని కూటమి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న తీరు..అధికారులనిర్లక్ష్య ధోరణి పై రైతుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## అక్రమ మద్యాన్ని పట్టుకున్న పోలీసులు




**అనంతపురం, కంబదూర్ జిల్లా ప్రతినిధి జనవరి 10(మీ వార్త ):=** మండల పరిధిలో ని తిమ్మాపురం గ్రామ శివారులో కర్ణాటక మద్యం ను అక్రమంగా తరలిస్తున్న ఒకరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు వారి వద్ద నుండి 96 విస్కీ బాటిల్స్ 96 టెట్రా ప్యాకెట్స్ స్వాధీనంపోలీస్ లు తెలిపారు.

# మల్లేశ్వర స్వామి ఆలయం వద్ద పార్కును అభివృద్ధి చేస్తాం





-ఎమ్మెల్యే అమిలినేని

వైకుంఠ ఏకాదశి సందర్భంగా పురాతనమైన మల్లేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**అనంతపురం, కంబదూర్ జిల్లా ఇంచార్జ్ జనవరి 10(మీ వార్త ):-** వైకుంఠ ఏకాదశి రోజుని పురస్కరించుకొని అతి పురాతనమైన కమల మల్లేశ్వర స్వామి సన్నిధికి చేరుకుని ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అనంతరం అక్కడే ఉపాధి హామీ నిధులతో ఏర్పాటు చేస్తున్న పార్కు అభివృద్ధిలో భాగంగా పార్కు స్థలంలో సీనియర్ టీడీపీ నాయకులు, మండల అధికారులతో కలసి మొక్కలు నాటిన ఎమ్మెల్యే అమిలినేని ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయకుండా దోచుకోవడానికే ప్రాధాన్యత ఇచ్చారని కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తున్నామని, ఇక కళ్యాణదుర్గం మున్సిపాలిటీ అభివృద్ధి అడ్డుకోవాలనుకోవడం దారుణం, ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్న సమస్యలు తీర్చడం కోసం కలసి రావాలన్నారు.. మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ఎందుకు జరగలేదో రెండు, మూడు రోజుల్లో కమీషనర్ ను అడిగి తెలుసుకుంటానన్నారు.. తిరుమలలో జరిగిన తొక్కిసలాట చాలా బాధాకరమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు హుటాహుటిన చేరుకుని బాధితులను పరామర్శించి, సంఘటనకు బాధ్యులైన వారిపైన చర్యలు తీసుకున్నారని తెలిపారు.

# టీడీపీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇచ్చే వరకు పోరాటం ఆగదు

సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు

రెండు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని సీపీఐ ధర్నా

**రాజమండ్రి: మీ వార్త ప్రతినిధి:** ఇల్లు లేని పేదలకు నగరంలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు స్థలాలు ఇవ్వాలని సీపీఐ ఆధ్వర్యంలో శుక్రవారం వారము ఉదయం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణానికి ఐదు లక్షలు ఆర్థిక సాయం చేయాలని ఆయన డిమాండ్ చేసారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదలకు ఇళ్లు ఇస్తామని వాగ్దానాలు చేయడం జరిగిందని ఆ వాగ్దానాల్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు ఇళ్ల నిర్మాణానికి ఐదు లక్షలు ప్రభుత్వం ఆర్థికసహాయం చేయాలని ఆయన అన్నారు. గత ప్రభుత్వం ఎన్నికల ముందు పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిందని కానీ స్థలాలు చూపించలేదని ఆయన విమర్శించారు ఈ ప్రభుత్వం వారందరికీ న్యాయం చేయాలని మధు డిమాండ్ చేశారు. ఈ




కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి వి కొండలరావు, నగర కార్యవర్గ సభ్యులు సిడగం నౌరుజీ, చింతలపూడి సునీల్, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి పి లావణ్య, ఏ ఐ వై ఎఫ్ జిల్లా నాయకుడు త్రిమూర్తులు, ప్రజానాట్య మండలి అధ్యక్షుడు ముప్పన కుమార్, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# సమ్మె కాలపు ఒప్పందాలకు జీవోలు జారీ చేయాలి

:సిఐటియు

సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల రిలే నిరాహార దీక్షలు

**మీ వార్త రిపోర్టర్ నాయుడుపేట టౌన్ జనవరి 10** ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు నాయుడుపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నాయుడుపేట మున్సిపాలిటీ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికులు, సిఐటియు నాయకులు రిలే నిరాహారదీక్షలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు తిరుపతి జిల్లా అధ్యక్షులు వడ్డిపల్లి చెంగయ్య, సిఐటియు నాయుడుపేట మండల కార్యదర్శి ఎస్.ముకుంద లు మాట్లాడుతూ గత సమ్మె కాలపు ఒప్పందాలకు వెంటనే జీవోలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. 2023 డిసెంబర్ 26వ తేదీ నుండి 2024 జనవరి 11వ తేదీ వరకు 17 రోజులు పాటు ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సమ్మె జరిగిందని అన్నారు. అక్రమ అరెస్టులు నిర్బంధాలు కేసులు అన్నిటిని ఎదిరించి మిలటెంట్గా పోరాటం జరిగిందని అన్నారు. ఆ పోరాటానికి తలొగ్గి మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచుతూ గత ప్రభుత్వం జీవో నెంబర్ 36 ను జారీ చేసిందని అన్నారు. 15000 జీతం ఉన్న పారిశుధ్య కార్మికులకు 21 వేలకు పెంచిందని అన్నారు. 18,500 ఉన్న చెత్త వాహనాల డ్రైవర్లకు 24500 రూపాయలకు పెంచిందని అన్నారు. ఇది సిఐటియు ఆధ్వర్యంలో పోరాడి సాధించిన విజయమని అన్నారు. ఆ సమ్మె కాలంలోనే అనేక హామీలకు రాతపూర్వకంగా ఒప్పందం




కుదిరిందని అన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్ ఇస్తామని హామీ ఇచ్చారని అన్నారు. కానీ జీవో మాత్రం విడుదల చేయలేదని రిటైర్మెంట్ వయసు 60 సంవత్సరాల నుండి 62 సంవత్సరాలకు పెంచుతామని హామీ ఇచ్చారని అన్నారు. జీవో విడుదల చేయలేదని అన్నారు. వెంటనే జీవో విడుదల చేయాలని అన్నారు. దహన సంస్కారాలకు 15 వేల నుండి 20వేలకు పెంచుతామని హామీ ఇచ్చారని అన్నారు. దీనికి కూడా జీవో జారీ చేయలేదని అన్నారు. జీవో జారీ చేయాలని అన్నారు. ఇంజనీరింగ్ కార్మికులకు కూడా జీవో నెంబర్ 36 ప్రకారం వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారని అన్నారు.కానీ ఇంతవరకు జీవోలు జారీ చేయలేదని అన్నారు. ఎక్స్గ్రేషియా 5 లక్షల నుండి ఏడు లక్షలకు పెంచుతామని హామీ ఇచ్చారని అన్నారు. ఇంకా రాతపూర్వకంగా అనేక హామీలు ఇచ్చారని వాటికి జీవోలు ఇంతవరకు జారీ చేయలేదని అన్నారు.టిడిపి ప్రభుత్వం వెంటనే స్పందించి మున్సిపల్ కార్మికులకు గత ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాలు హామీలకు వెంటనే జీవోలు జారీ చేయాలని అన్నారు. లేదంటే ఆందోళనల్ని ఉధృతం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు తిరుపతి జిల్లా కమిటీ సభ్యులు యం.సీనయ్య, స్థానిక మున్సిపల్ నాయకులు రమణమ్మ, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి ఎన్. శ్యామలమ్మ, ఐద్వా నాయకురాలు చంద్రకళ, ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు రమణయ్య, సిఐటియు నాయకులు జయచంద్ర తదితరులు పాల్గొనడం జరిగింది.

## రామస్వామిపేట వద్ద ఏడీబీ రోడ్డు నిర్మాణం పనులు పరిశీలించిన...డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్..



**రాజానగరం: మీ వార్త ప్రతినిధి:** రాజమండ్రి నుంచి పిఠాపురం పర్యటనకు వెళ్తూ మార్గమధ్యంలో రామస్వామిపేట వద్ద ఏడీబీ రోడ్డు నిర్మాణం పనులు పరిశీలించారు. రోడ్డు నిర్మాణం ఎప్పుడు ప్రారంభం అయ్యింది. ఎంత వరకు పూర్తయ్యింది. ప్రస్తుతం పనులు ఎలా సాగుతున్నాయి తదితర వివరాలను తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, ఇతర అధికారులను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు వెంట కాలి నడకన వెళ్తూ డ్రెయిన్ సౌకర్యం, నిర్మాణం పనుల్లో నాణ్యతను పరిశీలించారు. ఇటీవల గేమ్ ఛేంజర్ ప్రీరిలీజ్ ఈవెంట్ సమయంలో వడిశలేరు వద్ద రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అభిమానుల ప్రాణాలు కోల్పోయిన ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రమాదానికిగల కారణాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి, ఇతర ఉన్నతాధికారులు పవన్ కళ్యాణ్ తో పాటు ఉన్నారు.

## కోదండరామస్వామి ఉత్తర ద్వార తొలి దర్శనం చేసుకున్న సబ్ ఇన్స్పెక్టర్

-జి వి నగేష్



**అనంతపురం, కుందుర్పి జిల్లా ప్రతినిధి జనవరి 10(మీ వార్త ):-** వైకుంఠ ముక్కోటి ఏకాదశి పర్వదినము పురస్కరించుకొని సబ్ ఇన్స్పెక్టర్ నగేష్ ప్రముఖ పుణ్యక్షేత్రం కోదండ రామస్వామి వారి ఆలయ ఉత్తర ద్వార తొలి దర్శనం చేసుకున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి సబ్ ఇన్స్పెక్టర్కు వేద పండితులు ఆశీర్వచనం అందించారు. మండల ప్రజలందరూ ఆయురారోగ్యాలతో , సుఖ సంతోషాలతో ఉండాలని ఆ స్వామి ని కోరుకున్నట్లుగా సబ్ ఇన్స్పెక్టర్ నగేష్ తెలిపారు.

## భూలక్ష్మి అమ్మవారికి108 కలశాలతో అభిషేకం

మీవార్త: సత్తిబాబు



**జీలుగుమిల్లి..జనవరి 10.** మండలంలోని దర్భ గూడెం గ్రామంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా భూలక్ష్మి అమ్మవారి కి108 కలశాలతో అభిషేకం నిర్వహించారు. ముప్పిడి శ్యామ్ కుమార్ రెడ్డి హైమావతి దంపతుల ఆర్థిక సహాయంతో ఉదయం నుండి ప్రత్యేక పూజలు పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుండి అనేకమంది భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేతిరెడ్డి నెహ్రూ రెడ్డి రాజకుమారి అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## గోకులం షెడ్డు ప్రారంభించిన డిసి చైర్మన్ పోతన స్వామి



**మీ వార్త విలేఖరి గూడూరు మండలం** గూడూరు మండలం, మల్లవోల్లు గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పథకంలో 2.30 లక్షలతో నిర్మించిన బత్తిన వెంకట సత్యనారాయణ ( బుజ్జి) కు సంబంధించిన గోకులం షెడ్డు డిసి చైర్మన్ పోతన స్వామి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నాయకులు బాసంశెట్టి శ్రీను, బత్తిన వీరబాబు, ప్రత్తిపాటి శ్రీను, చెడేపూడి ఏడుకొండలు, కునపరెడ్డి పాండురంగారావు, అల్లు బాల, పూల నాగరాజు,ఏపీఓ సంతోష్, టి ఏ రామాంజనేయులు, సిబ్బంది పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా పల్లెపండుగ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే అమిలినేని







### గోకులం(పశువుల) షెడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే అమిలినేని

**అనంతపురం, కంబదూర్ జిల్లా ఇంచార్జ్ జనవరి 10(మీ వార్త ):-** గత ప్రభుత్వం రైతులను విస్మరించి కనీసం పశువుల పోషణకు కూడా కనీసం ఎలాంటి అవకాశాలు కల్పించకుండా నానా ఇబ్బందులు పెట్టిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల కోసం అండగా ఉండేందుకు ముందుగా పశువులు, గొర్రెలను వ్యాదుల బారిన పడకుండా ఉపాధి హామీ పథకం ద్వారా రైతు వాటా 10% తో గోకులం ( పశువుల) షెడ్లు నిర్మాణం చేపట్టిందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.. శుక్రవారం కంబదూరు మండలం కదిరిదేవరపల్లి గ్రామంలో నిర్మించిన గోకులం (పశువుల) షెడ్లు ప్రారంభానికి విచ్చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మండల టీడీపీ నాయకులు, మండల అధికారులు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు... అనంతరం పశువుల షెడ్డును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే అమిలినేని రైతులకు షెడ్లకు సంబంధించి డబ్బులు అకౌంట్ కు పడిన స్లిప్పులను రైతులకు అందజేశారు.. ఈ సందర్బంగా ఎమ్మెల్యే అమిలినేనిమాట్లాడుతూ రైతు కష్టాలు తెలుకుని ముందుకు వెళ్తున్నాం.. ఈ మండలంలో 60 మొదటి విడతలో గోకులం షెడ్లు మంజూరు చేస్తే ఏకంగా 30 షెడ్లు పూర్తి చేయడం చాలా గొప్ప విషయం.. ఈ ప్రాంతంలో ప్రతి కుటుంబంలో ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు ఉంటాయి కాబట్టి 2000 వరకు షెడ్లు అవసరం పడతాయి.. కాబట్టి వచ్చే నెల 15 లోగ ఎస్టిమెట్లు వేసి పంపాలని అధికారులతో మాట్లాడి అర్హులైన అందరికి షెడ్లు నిర్మించుకునేలా చూస్తాం.. మా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కూడా ప్రతి ఒక్క ఎమ్మెల్యే కూడా పల్లెపండుగలో రైతులతో మమేకమై పనిచేయాలని కానీ ఇక్కడ మేము ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటున్నాం.. ఇప్పటికే మన నియోజకవర్గంలో సీసీ రోడ్లు, అంతర్గత రహదారులు కొంత వచ్చాయి. మిగిలినవి కూడా ఎస్టిమెట్లు వేయించి నివేదికలు పంపాం త్వరలోనే మంజూరు వస్తే పూర్తి చేస్తాం.బీటీపీ కాలువ కూడా రెండున్నరేళ్లలో పూర్తి చేస్తామని చెప్పాం తప్పకుండా పూర్తి చేసేందుకు ప్రయత్నిస్థాం.అధికారులతో సమన్వయం చేసుకుని పనులు చేసుకోవాలని రైతులు, ప్రజలకు ఎమ్మెల్యే సూచించారు.

# వైకుంఠ ఏకాదశిన నరసింహస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే అమిలినేని





**అనంతపురం, కంబదూర్, జిల్లా ఇంచార్జ్ జనవరి 10(మీ వార్త ):-** వైకుంఠ ఏకాదశి సందర్బంగా కంబదూరు మండలం కదిరిదేవరపల్లి గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని, టీడీపీ సీనియర్ నాయకులు, గ్రామస్థులతో కలసి దర్శించుకున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అనంతరం గ్రామస్థులు స్వామి వారి ఆలయంలో గత రెండు నెలల క్రితం అమ్మ వార్లకు చెందిన సొమ్ములు దొంగలించారాని, అలాగే ఆలయం సమీపంలో కమ్యూనిటీ భవనం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కి విన్నవించారు.. ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ తప్పకుండా అమ్మవార్లకు సొత్తులు తమ ఎస్సార్సీ కంపెనీ వారితో మాట్లాడి చేయిస్తామని, అలాగే ప్రభుత్వం నుంచి ఆలయం వద్ద కమ్యూనిటీ భవనం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

# ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ప్రైవేటు విద్యాసంస్థలు సెలవులు ప్రకటించాలి



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(మీ వార్త):** సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రభుత్వం సెలవులు ప్రకటించినప్పటికీ కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు ఖాతారు చేయకుండా తమ ఇష్టానుసారంగా సెలవులు ప్రకటించుకొని ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతున్నారని పి డి యస్ యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ ఒక ప్రకటనలో తెలిపారు. కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు విద్యార్థులకు సెలవులు ప్రకటించి ప్రైవేట్ ఉపాధ్యాయులను స్కూలుకు హాజరుకావాలని లేకుంటే మీ జీతభత్యాలలో కోత విధించడం జరుగుతుందని ఉపాధ్యాయులను మానసిక వేధింపులకు గురిచేసి సెలవుల సమయంలో కూడా విద్యాసంస్థలలో ఎట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఆయన తెలిపారు. ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు ఉపాధ్యాయులను స్కూలుకు హాజరు కావాలనే ఆంక్షలతో మహిళా టీచర్లు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని ఎందుకంటే విద్యార్థులకు సెలవులు ఇవ్వడంతో వారి పిల్లలు ఇంటి దగ్గర ఉండి మహిళా ఉపాధ్యాయులు స్కూలుకు హాజరు కావడంతో వారు చిన్న పిల్లలు కావడం ఒంటరిగా ఇంటిదగ్గర ఉండడం వారిని చూసుకునేవారు ఎవరు లేక వారికి ఏం జరుగుతుందో తెలియని భయాందోళనతో మహిళా ఉపాధ్యాయునీలు భయం భయంతో పాఠశాలకు హాజరవుతున్నారని అన్నారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవహరించినా జిల్లా విద్యాశాఖ అధికారులు పట్టించుకోకుండా నామమాత్రంగా తమ విధులు నిర్వహిస్తున్నారంటే అధికారులకి, యాజమాన్యాలకు మధ్య ఎలాంటి ఒప్పందాలు లేకపోలేదనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని అన్నారు. ఇంత నిర్భయంగా ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి విద్యార్థులకు ఆటంకంతో పాటు ఉపాధ్యాయులను సైతం ఇబ్బందులకు గురి చేసే వారి వైఖరి పట్ల జిల్లా విద్యాశాఖ అధికారులు ఎందుకు నోరు మెదపటం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు కళ్ళు తెరిచి ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు నిబంధనలకు విరుద్ధంగా అనుసరించే విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## వైద్యుడు వేదాంతం సదాశివమూర్తి ని సన్మానించిన టీడీపీ నేత బుల్లియ్య



**అంబాజీపేట, జనవరి 10 (మీ వార్త విలేకరి )** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలం అబ్బిరాజు పాలెం గ్రామానికి చెందిన డాక్టర్ వేదాంతం సదా శివ మూర్తి ని పుల్లేటికుర్రు గ్రామానికి చెందిన ఎన్టీఆర్ యువసేన అధ్యక్షులు వక్కలంక బుల్లియ్య ఘనంగా సత్కరించారు. పాలకొల్లు లో చైతన్య ఆర్టిపిషియల్ లింబ్ సెంటర్ నెలకొల్పి ఎంతో మంది దివ్యాంగులకు కాళ్ళు, చేతులు లేని వారికి కృత్రిమ అవయవాలు తయారు చేస్తూ పేదలకు, పిల్లలు కు ఉచితంగా అందజేస్తున్న సదా శివ మూర్తి ని ఈ సందర్బంగా బుల్లియ్య అభినందిచారు. బుల్లియ్య మాట్లాడుతూ గతంలో షుగర్ వ్యాధి తో బాధపడుతూ తాను కాలు కోల్పోవడం తో ఎంతో మనో వేదనకు గురయ్యానని సదాశివమూర్తి తనకు ఏర్పాటు చేసిన కృత్రిమ కాలు వల్ల ఈ రోజు అన్ని పనులు స్వహోతగా చేసుకుంటా బయట తిరగగలుగుతున్నాని అన్నారు. మూగ జీవులుకు కూడా కృత్రిమ కాళ్ళు అమర్చి పలువురు చే సదాశివ మూర్తి అభినందనలు పొందారు.

## రామవరం పాఠశాలలో ప్రత్యేక తిధి భోజనం





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మీ వార్త):** కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో గల రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రత్యేక మెనూతో తిధి భోజనం నిర్వహిస్తూ విద్యార్థులు సిబ్బంది అంతా సహపంక్తి భోజనం చేశారు. విద్యార్థుల్లో జాతీయ సమైక్యతా భావాలను పెంపొందించాలనే లక్ష్యంతో ప్రతి ప్రముఖ పండుగలను ప్రత్యేక రీతుల్లో ఆచరించడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు ప్రభు దయాల్ పేర్కొన్నారు. ప్రత్యేక భోజనంతో పాటు ముగ్గుల పోటీలను నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం అంతా రంగవల్లులతో నిండిపోయి ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్ ఆర్ జి ఎస్ ఫండ్స్ గో కులం షెడ్ ప్రారంభించిన ఎమ్మెల్యే కాగిత



మీ వార్త విలేఖరి పెడన నియోజకవర్గం కృత్తివెన్ను మండలం సంగమూడి గ్రామంలో, మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఏర్పాటు చేయబడిన మినీ గోకులాన్ని పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఈరోజు ఉదయం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పెడన పురపాలక సంఘం లో అడ్మినిస్ట్రేటివ్ డిపార్ట్మెంట్ వారు



**మీ వార్త విలేఖరి పెడన** మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్, కృష్ణాజిల్లా పురపాలక సంఘాల సమీక్షలో భాగంగా పెడన పురపాలక సంఘం నందు జరుగు సమావేశమునకు విచ్చేసిన, రీజనల్ డైరెక్టర్ కమ్ అప్పిలేట్ కమిషనర్ నాగ నరసింహారావు కి పుష్పగుచ్చం ఇచ్చి దృశ్యాలువాతో ఆహ్వానం పలికిన పెడన పురపాలక సంఘం చైర్పర్సన్ శ్రీమతి కటకం నాగ కుమారి ప్రసాద్

# రైతులకు అండగా కూటమి ప్రభుత్వం





పాడి రైతులకు సంక్షేమం కోసం గోకులం షెడ్డులు

ఎమ్మెల్యే బండారు సత్యనందరావు

**కొత్తపేట, జనవరి 10 (మీ వార్త ప్రతినిధి)** రైతులకు బాసటగా తెలుగుదేశం,జనసేన,భాజపా కూటమి ప్రజా ప్రభుత్వం బాసటగా నిలుస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.ఆలమూరు మండలం బడుగువానిలంక గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన గోకులం షెడ్డులను ఎమ్మెల్యే సత్యానందరావు,కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాడి రైతులకు అండగా నిలిచేందుకు ఈ గోకులం పథకం ఉపయోగపడుతుందన్నారు.గ్రామంలో మూడు గోకులం షెడ్డులను ప్రారంభించామని ఆలమూరు మండలంలో 49 గోకులాలు మంజూరు చేశామని అందులో 22 పూర్తి చేశామని,మిగతా వాటిని ఈ నెలాఖరులోగా పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజనలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రత్యేక చర్యలు





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మీ వార్త):** అంతరించిపోతున్న గిరిజన ఆచార వ్యవహారాలు సంస్కృతి సాంప్రదాయాలు పాతకాలపు ఆదివాసి కట్టడాలు ప్రాచుర్యంలోకి తేవడానికి గిరిజన గ్రామాలలో సందర్శించి గిరిజనులకు అవగాహన కల్పించడానికి రైన్ వాటర్ ప్రాజెక్ట్ బృందం స్టూడియో పంచతంత్ర బృందాలు పర్యటిస్తున్నామని రైన్ వాటర్ ప్రాజెక్ట్ ఫౌండర్ సీఈవో కల్పనా రమేష్ అన్నారు. శుక్రవారం ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియంను సందర్శించి మ్యూజియంలోని కోయ కళాఖండాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజనులు పాతకాలపు కల్చర్ కు సంబంధించిన కళాఖండాలను ఎగ్జిబిషన్ రూపంలో పర్యాటకులకు చూపడమే కాకుండా వాటిని అమ్మకాలు జరిపి వాటి ద్వారా ఉపాధి పొందాలని అన్నారు. ఈ బృందం యొక్క సభ్యుల పర్యటన ముఖ్య ఉద్దేశం గ్రామాలలో పాతకాలపు రాజుల కాలం నాటి కట్టడాలు దిగుడు బావులు మెట్ల బావులలోని నీరు వాడకం లేకపోవడం వలన అవి పూర్తిగా చెత్తాచెదారంతో నిండిపోయి పాడు బడ్డ బావులుగా వదిలేస్తున్నారని వాటిలోని చెత్తను తీసి ఆ నీరుని ఏ విధంగా ఉపయోగించుకోవాలో గ్రామస్తులకు పూర్తిస్థాయిలో తెలియజేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 600 బావులు వరకు మంచినీటి బావులుగా మార్చి ప్రజలకు వాడుకములోకి తేవడం జరిగిందని అన్నారు. పర్యాటకానికి అనువుగా ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గ్రామాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ సూచనలు మేరకు ఇక్కడ ఉన్న పర్యాటక స్థలాలను గుర్తించడం జరిగిందని అందులో ముఖ్యంగా ఐటీడీఏ ప్రాంగణంలో ఉన్న గిరిజన మ్యూజియంలో పాతకాలం నాటి కోయకల్చర్ కు సంబంధించిన కళాఖండాలు ఎన్నో ఉన్నాయని వాటిని ఖండాంతరాలకు వ్యాపింప చేయడానికి ప్రత్యేకంగా డిజైన్ చేసి పంచతంత్ర బృందాలతో చిత్రీకరించడం జరుగుతుందని అన్నారు. పల్లె ప్రాంతాలలో నివసించే ప్రజలు ఎక్కువ శాతం పట్టణాల వైపు వెళ్లడానికి మొగ్గు చూపుతున్న, పండుగలకు ఇతర వేడుకలకు తప్పనిసరిగా వారి స్వగ్రామాలకు వస్తూ ఉంటారని, ఎందుకంటే తప్పనిసరిగా పట్టణాల కంటే పల్లెలే చాలా కట్టుబాట్లతో ప్రజలు జీవిస్తూ ఉన్నందున పట్టణాలలో ఉద్యోగాలు చేసిన తప్పనిసరిగా వారి స్వగ్రామాలకే వచ్చి పండగలు జరుపుకొని సంతోషంగా కుటుంబంతో గడుపుతారని అన్నారు. గోదావరి చెంతనే ఉన్న గ్రామాలు ప్రకృతి అందాలకు పెట్టిన పేరని అటువంటి ప్రకృతి పరంగా దొరికే పండ్లు ఫలాలు ఔషధ గుణాలకు సంబంధించిన ఇప్పపువ్వు పుట్ట తేనె నెయ్యి కాకరకాయ పచ్చళ్ళు వంటి శరీరానికి ఆరోగ్యాన్ని ఇస్తాయని వాటిని క్రమ పద్ధతిలో డిజైనింగ్ చేసి మార్కెటింగ్ చేసుకుంటే గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని అన్నారు. గిరిజనులకు సరైన అవగాహన లేక వాటిని వృధా చేసుకుంటున్నారని అందుకు వారికి అవగాహన కల్పించి వాటి యొక్క గుణ గణాలను 10 మందికి తెలిసే విధంగా చేసి వారు జీవనోపాధి కల్పించుకోవడానికి కృషి చేయడానికి ఈ గ్రామాలు పర్యటిస్తున్నామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో నిహారిక, శ్రావణి, ఆదిత్య, ప్రాజెక్టు మేనేజర్ వెంకటేష్ పంచతంత్ర బృందం సభ్యులు మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి, చలపతి తదితరులు పాల్గొన్నారు.

## పల్లోటి పాఠశాలలో అంబరాన్నంటేలా మధురస్మృతులను పంచిన సెమీ సంక్రాంతి వేడుకలు

**మీ వార్త విలేఖరి పెడన** స్థానిక పెడన పట్టణ పరిధిలో గల సెయింట్ విన్సెంట్ పల్లోటి పాఠశాలలో భారతీయ సంస్కృతి-సాంప్రదాయ బద్ధంగా విద్యార్థినీ-విద్యార్థులతో గౌరవనీయులైన పాఠశాల ప్రిన్సిపల్ కరస్పాండెంట్ ఫాథర్ జాల యాకోబు భోగిమంటలతో ప్రారంభించినారు . ఉపాధ్యాయినీ-ఉపాధ్యాయులు కలసి భోగిమంటల మధ్య తమ ఆనందాన్ని వెల్లడిపరచినారు.తదుపరి ఫాథర్ యాకోబు ప్రోత్సాహంతో విద్యార్థినీ-విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను గుర్తించిన డీన్స్ శ్రీ రాజీవ్ , శ్రీ బాలాజీ , శ్రీమతి శివజ్యోతి గార్లు పాఠశాల మేనేజర్ ఫాథర్ జయరాజ్ దీవెనలతో ప్రారంభించిన విద్యార్థినీ-విద్యార్థులు పలువిధమైన ముగ్గులు రంగోళీ మెహంథీ, గాలిపటం ,కోలాటం మరియు నృత్య ప్రదర్శన వంటి కార్యక్రమాలతో సంక్రాంతి పండుగ సంబరాలను ఆహ్లాదకరమైన వాతావరణంలో రంజింపచేసారు. కార్యక్రమములన్నీ ఘనముగా జరుపబడుటకు సహకరించిన ఉపాధ్యాయినీ-ఉపాధ్యాయులను ఫాథర్ జయరాజ్ అభినందిస్తూ, ఈ సంక్రాంతి పండుగ ప్రతిఒక్కరి కుటుంబములో సిరిసంపదలతో పాటు, సుఖసంతోషాలు కలుగాలని మనఃపూర్వకంగా ఆకాంక్షిస్తూ ముగించినారు.



## ముక్కొల్లు శ్రీ మహంకాళమ్మ అమ్మవారికి బంగారు బొట్టు ముక్కుబ్ర సర బహుకరణ



**మీ వార్త విలేఖరి గూడూరు మండలం** గ్రామ వాసులు శ్రీమతి రామిసెట్టి శకుంతలమ్మ గారి కుమారులు ప్రస్తుతం ఢిల్లీ లో ఉన్నతాధికారులుగా ఉన్న వారి కుమారులు ఈరోజు గ్రామంలోని శ్రీ మహంకాలమ్మ అమ్మవారికి సుమారు రూ.75,000/- విలువ గల బంగారు బొట్టు, ముక్కుబ్రసర ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.ఆలయ ఈ ఓ.తిక్కిశెట్టి వీర వెంకట మోహనరావు.గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎంపీ యుపిఎస్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(మీ వార్త):**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం వికలాంగుల కాలనీ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు బొమ్మల కొలువు కైట్స్ పండుగ కార్యక్రమాలను సాంప్రదాయ పద్ధతిలో జరుపుకున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.రామకృష్ణ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో సాంప్రదాయ పద్ధతిలో జరుపుకునే ముఖ్యమైన పండుగ సంక్రాంతి అని పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ పిల్లలందరికి పెద్దలకి చాలా ప్రత్యేకమైన పండుగ హిందువుల పండుగలలో సంక్రాంతి మాత్రమే సౌరగమనాన్ని అనుసరించి వస్తుందని పేర్కొన్నారు. గ్రెగోరియను కాలెండరు కూడా సౌరమానాన్ని అనుసరిస్తుంది కనుక సంక్రాంతి ప్రతీ సంవత్సరం ఒకే తేదీన వస్తుందని మిగిలిన పండుగలన్నీ భారతీయ సాంప్రదాయం ప్రకారం చాంద్రమానాన్ని అనుసరించి వస్తాయని కాబట్టి గ్రెగోరియను కాలెండరు ప్రకారం ఏటికేడాది వేరువేరు రోజుల్లో వస్తాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వై.రామకృష్ణ, ఉపాధ్యాయులు అరుణ, కాళి, చిరంజీవి, నరసింహారావు, సువర్చల, విజయ లక్ష్మి, సునీత, రఘురాం పాల్గొన్నారు.

## శ్రావణి మ్యూజిక్ గ్రూప్ వారి ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు





**మీ వార్త రిపోర్టర్ నాయుడుపేట టౌన్ జనవరి 10** నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని పిచ్చిరెడ్డి తోపు ఎస్.బి.ఐ కాలనీ నందు కోట శ్రావణి మ్యూజిక్ గ్రూప్ ఆధ్వర్యంలో శుక్రవారం ముంద స్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి.చిన్నారులు వివిధ వేషధారణలతో సంక్రాంతి ముగ్గులు, భోగిమంటలు,గొబ్బె మ్మలు ఆడే కార్యక్రమాలను చేపట్టారు.ఈ సందర్భంగా హరి దాసు, గంగిరెద్దుల వేషధారణ, తెలుగింటి ఆడపిల్లల వస్త్ర ధారణ, పల్లెటూరి జానపద నృత్యాలు సాంస్కృతిక కార్య క్రమాలు జరిగాయి.సంక్రాంతి పండుగలు సంస్కృతి చిన్నారుల వయసు నుండే సాంస్కృతి కార్య క్రమాలు అలవాటు చేయాలని గ్రూప్ సభ్యులు కోట శ్రావణి తెలియ జేశారు. చిన్నారులతో పాటు వారి తల్లితండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు జశ్విత,జాహ్నవి, సహస్ర,లాస్య,హర్షిత మోక్షిత, తన్మయిశ్రీ, గణేష్,చక్రత,స్వస్తి క,సంకీర్తి తదితరులు పాల్గొన్నారు.

# జిమ్‌లో గాయపడిన రష్మిక.. ఇప్పుడెలా ఉందంటే.?



నేషనల్ క్రష్ రష్మిక మందన్నాకి ప్రమాదం జరిగింది. రష్మిక జిమ్‌లో ఎక్సర్‌సైజ్ చేస్తుండగా.. కాలికి గాయం అయినట్లు సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. ఈ విషయంపై డాక్టర్‌ను కలువగా.. గాయం చిన్నదే అని.. పెద్దగా ప్రమాదం లేదని చెప్పినట్లు తెలుస్తుంది. అయితే ఒక వారం పాటు రెస్ట్ తీసుకోవాలని సూచించినట్లు సమాచారం. దీంతో రష్మిక ప్రస్తుతం ఇంట్లో ఉండి రెస్ట్ తీసుకుంటున్నట్లు సమాచారం. ఇటీవలే పుష్ప 2 సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ భామ బ్లాక్ బస్టర్ హిట్‌ని అందుకుంది. ఇప్పటికే యానిమల్‌తో హిట్‌ని ఖాతాలో వేసుకున్న ఈ భామకి పుష్ప 2 తోడవడంతో రష్మిక రేంజ్ ఒక్కసారిగా పెరిగిపోయింది. మరోవైపు ఈ ఏడాది రష్మిక నటిస్తున్న చిత్రాలలో చావా సినిమా ఒకటి. విక్కీ కౌశల్ హీరోగా వస్తున్న ఈ సినిమా మహారాష్ట్ర యోధుడు ఛత్రపతి శివాజీ జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమా రాబోతుంది. ఇదే కాకుండా సల్మాన్ ఖాన్ కథానాయకుడిగా వస్తున్న సికిందర్ చిత్రంలో కూడా కీలక పాత్రలో నటిస్తుంది ఈ భామ.

## డిటెక్టివ్‌గా మమ్ముట్టి

### ‘డొమినిక్ అండ్ ది లేడీస్ పర్సు’ ట్రైలర్ చూశారా.!

మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం డొమినిక్ అండ్ ది లేడీస్ పర్సు తమిళ అగ్ర దర్శకుడు గౌతమ్ వాసుదేవ్ మీనన్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మమ్ముట్టి సొంత ప్రొడక్షన్ ఈ సినిమాను నిర్మిస్తుంది. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం రిపబ్లిక్ డే కానుకగా జనవరి 23న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలోనే మూవీ నుంచి ట్రైలర్‌ను వదిలారు మేకర్స్. ఈ మూవీ ట్రైలర్ చూస్తుంటే.. మమ్ముట్టి ఇందులో డొమినిక్ అనే డిటెక్టివ్ పాత్రలో నటించబోతున్నాడు. ఆసుపత్రిలో దొరికిన లేడీస్ పర్సుకి సంబంధించి ఈ కథ ఉండబోతున్నట్లు తెలుస్తుంది. తప్పిపోయిన ఆ లేడీస్ పర్స్ ఎవరిది అని డొమినిక్ కనిపెట్టాడా.. ఇంతకీ ఆ పర్స్‌లో ఏముంది.. ఈ పర్స్‌కి మర్డర్స్‌కి సంబంధం ఏంటి అనేది తెలియాలంటే ఈ సినిమా వచ్చేవరకు వెయిట్ చేయాల్సిందే. డా.నీరజ్ రాజన్ ఈ సినిమాకు కథను అందిస్తుండగా.. గోకుల్ సురేష్ , సుస్మితా భట్ , విజి వెంకటేష్ , వినీత్ , విజయ్ బాబు తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలో నటించబోతున్నారు.





# బీచ్‌లో సూపర్ ఛిల్‌గా అలియాభట్

గ్లామరస్ రోల్స్‌తోపాటు నటనకు ఆస్కారమున్న పాత్రలు చేస్తూ నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారే భామల్లో టాప్‌లో ఉంటుంది బాలీవుడ్ హీరోయిన్ అలియాభట్ గతేడాది జిగ్రా సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ భామ ప్రస్తుతం రెండు సినిమాలతో బిజీగా ఉంది. కాగా ప్రొఫెషనల్‌గా బిజీగా ఉండే ఈ బ్యూటీ షూటింగ్ పనుల నుంచి బ్రేక్ తీసుకుంది. ప్రస్తుతం వెకేషన్ టూర్‌ను ఎంజాయ్ చేస్తోంది. ఈ భామ ఇంతకీ ఎక్కడికెళ్లిందో తెలుసా..? ప్రపంచ ప్రఖ్యాత టూరిజం స్పాట్స్‌లో ఒకటైన థాయ్‌లాండ్. బికినీలో థాయ్‌లాండ్ దీవుల్లోని సముద్రంలో జలకాలాడింది. సాగరతీరంలో విహరిస్తూ ప్రకృతిని అందాలను ఆస్వాదించింది. బ్లాక్ గాగుల్స్ పెట్టుకొని స్టైలిష్‌గా బోటు రైడ్ చేసింది. ఉదయాన్నే జిమ్ సెషన్‌కు వెళ్లింది. ఆ తర్వాత తనకిష్టమైన పుస్తకం చదివింది. అలియాభట్ థాయ్‌లాండ్ వెకేషన్‌లో సూపర్ ఛిల్ అవుట్ మూడ్‌లో ఉన్న ఫొటోలు ఇప్పుడు నెట్టింటిని షేక్ చేస్తున్నాయి. అలియాభట్ ప్రస్తుతం అల్ఫా, లవ్ అండ్ వార్ సినిమాల్లో నటిస్తుండగా.. చిత్రీకరణ దశలో ఉన్నాయి.




# రాయలసీమ నా అడ్డా..

### పవర్‌ఫుల్‌గా ‘డాకు మహారాజ్’ రిలీజ్ ట్రైలర్

నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం డాకు మహారాజ్ 2023లో వాల్తేరు వీరయ్యతో బ్లాక్ బస్టర్ అందుకున్న బాబీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. శ్రద్ధ శ్రీనాథ్, పగ్వా జైశ్వల్ కథానాయికలుగా నటిస్తున్నారు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే మూవీ నుంచి రిలీజ్ ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఇప్పటికే మూవీ నుంచి ట్రైలర్‌ను పంచుకున్న విషయం తెలిసిందే. అయితే రిలీజ్ ట్రైలర్‌ను ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో లాంఛ్ చేద్దాం అనుకున్నారు. కానీ తిరుమల తొక్కిసలాట ఘటనలో భక్తులు మరణించడంతో ఈ వేడుకను వాయిదా వేశారు. దీంతో రిలీజ్ ట్రైలర్‌ను నేడు వదిలింది చిత్రబృందం.

# అతడిని అడవిలో వదిలేస్తే ఏం జరుగుతుంది?

### ఇంట్రెస్టింగ్‌గా ఆదిత్య ఓం బంధీ

లాహిరి లాహిరి లాహిరి సినిమాతో తొలిసారి సిల్వర్ స్క్రీన్‌పై మెరిశాడు ఆదిత్య ఓం ఆ తర్వాత తెలుగులో పలు చిత్రాల్లో నటించిన ఈ యాక్టర్ 2023లో నాతో నేను సినిమాలో కీలక పాత్రలో నటించాడు. 2024లో పాపులర్ టీవీ రియాలిటీ షో బిగ్ బాస్ సీజన్ 8లో కూడా సందడి చేశాడు. డైరెక్టర్ కమ్ ప్రొడ్యూసర్ కూడా అయిన ఈ నటుడు ప్రస్తుతం బంధీ సినిమాలో నటిస్తున్నాడు. ఈ మూవీలో ప్రకృతిని నాశనం చేస్తున్న కార్పొరేట్ కంపెనీలకు మద్దతుగా నిలిచే పాత్రలో ఆదిత్య ఓం కనిపించనున్నాడు. కార్పోరేట్ కంపెనీలకు న్యాయ సలహాదారుగా వ్యవహరించే పాత్రను పోషిస్తుండగా.. అతడిని అడవిలో వదిలేస్తే ఏం జరుగుతుంది..? అతడు ప్రకృతిని ఎలా కాపాడుతాడనే కాన్సెప్ట్‌తో సినిమా ఆసక్తికరంగా ఉండబోతుందని మేకర్స్ వెల్లడించారు. ఆదిత్య ఓం ఈ సినిమాలో ఎలాంటి డూప్స్ లేకుండా సొంతంగా యాక్షన్ సీక్వెన్స్‌లో కనిపించబోతున్నారని తెలియజేశారు. ఈ చిత్రానికి తిరుమల రఘు దర్శకత్వం వహిస్తున్నాడు. గల్లీ సినిమా బ్యానర్‌పై వెంకటేశ్వర్ రావు దగ్గు, తిరుమల రఘు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.



printed by SHIVA PRASAD , published by SHIVA PRASAD and owned by SHIVA PRASAD , printed at Shiva sai graphics offset printers, door no: 8-80, jangon road, anjanapuri colony, suryapet- 508221 TS. published at D.NO. NEW. 3-88, OLD. 3-22, GOSALA, CHANDRA THEATER ROAD, PENAMALURU-521151, KRISHNA DISTRICT, ANDHRA PRADESH, , editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TS-27-0016491